# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 05 నవంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 80

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం

దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది

149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం

అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..

డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం

దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు




2లో..



## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

### డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.



2లో..

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది

నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని హామీ

గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారన్న రేవంత్ రెడ్డి

తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరిగి గోడు చెప్పుకుంటోందన్న ముఖ్యమంత్రి

జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్

ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..?



2లో..

## బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో 6న తొలి విడత పోలింగ్



## జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు

నిరుద్యోగులను నిండా ముంచారు

జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత

ఆదిలాబాద్:జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు.




2లో..

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి



2లో..

## విద్యార్థుల ఫీజులు కట్టలేని సర్కార్..

జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేస్తుందా?: కేటీఆర్

పింఛనర్లు రెండేళ్ల నుంచి బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. రేవంత్‌రెడ్డి నడుతున్నది సర్కారా.. బెదిరింపుల దర్బారా? కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారిని బెదిరించారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోతే జీతాల్లో 15 శాతం కోత పెడతా అంటున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించని రేవంత్ జీతంలో కూడా కోత పెట్టాలి కదా! ఒక్క ఛాన్స్ ఇవ్వండని మళ్లీ అడుగుతున్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం భ్రష్టుపట్టింది.

## మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

హైదరాబాద్: ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖలను కేటాయించింది. మైనారిటీ సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మైనారిటీ సంక్షేమశాఖ ఇప్పటివరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వద్ద, ప్రభుత్వ రంగ సంస్థలు ముఖ్యమంత్రి వద్ద ఉండగా.. తాజాగా ఈ రెండు శాఖలను అజారుద్దీన్‌కు కేటాయించారు.





2లో..

## సిగాచీ ఉల్లంఘనలపై హైకోర్టులో కేసు

కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారన్న కోర్టు



2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్

ఈ నెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం

తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది..

వేగుచుక్క

# రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

**న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి**

న్యూఢిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్-2.. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను బిహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించి పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారంలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## సిగాచీ ఉల్లంఘనలపై హైకోర్టులో కేసు

**కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారన్న కోర్టు**

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల ఘటనపై కలపాల బాబూరావు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సిగాచీ పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం కూడా ఇవ్వలేదని,

ఎన్నో ఉల్లంఘనలు జరిగినట్టు దర్యాప్తులో తేలిందని వివరించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీ ఎండీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మృతులు, బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. నిపుణుల కమిటీ నివేదికను విశ్లేషిస్తున్నామని అదనపు అడ్వొకేట్ జనర్ రజనీకాంత్ తెలిపారు. 192 మంది ప్రత్యక్ష సాక్షుల నుంచి పోలీసులు వాంగ్మూలం సేకరించారు. సిగాచీ కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ సైతం ప్రమాదంలో చనిపోయారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకోనున్నారు' అని కోర్టుకు తెలిపారు. బాధితులకు రూ.కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు చెల్లించామని, కంపెనీ నుంచి మిగతా డబ్బులు వచ్చేలా చూస్తున్నామని ఏఏజీ వివరణ ఇచ్చారు. రెండు వారాల్లో సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని హైకోర్టు ఆదేశించింది.

## బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

పాట్నా: బిహార్ అసెంబ్లీ తొలిదశ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెరపడింది. బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), ఆర్జేడీ, కాంగ్రెస్, జన్ సురాజ్, ఇతర పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రచారం చివరి రోజు సుడిగాలి పర్యటనలు సాగిస్తూ పోటీపోటీ ర్యాలీలు నిర్వహించారు. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో నవంబర్ 6 తొలి విడత పోలింగ్ జరుగనుంది. రెండో విడత పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు 'నమో యాప్' ద్వారా పార్టీ మహిళా కార్యకర్తలతో మాట్లాడారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో దగ్గరుండి తాను చూశానని, భారీ మెజారిటీతో ఎన్డీయే గెలుస్తుందని తాను చెప్పగలనని అన్నారు. 20 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. 'జంగిల్ రాజ్' టీమ్ ఘోరంగా ఓడిపోతుందని, ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

తొలి విడత ప్రచారం చివరిరోజున కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దర్భంగాలో ప్రచారం చేశారు. మోతిహారి, బేతియాలో రోడ్ షోలు నిర్వహించారు. లాలూ, రబ్రీ హయాంలో జంగిల్ రాజ్‌ను చూసిన ప్రజలు తిరిగి వారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఎన్నికల్లో నితీష్ ప్రభుత్వాన్ని మట్టికరిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మై-బిహిన్ మాన్ యోజన' ద్వారా జనవరి 14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30 వేలు కానుకగా అందజేస్తామని వెల్లడించారు. కనీస మద్దతు ధరతో పాటు బోనస్‌గా రేతులు క్వింటాలు వరికి రూ.300, గోధువులకు రూ.400 చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు.

## గచ్చిబౌలి కో లివంగ్ హాస్టల్‌లో దాడి

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు.

## డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

హైదరాబాద్: ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలిసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది: రేవంత్ రెడ్డి జోస్యం



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం



హైదరాబాద్: దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మానవ మేధస్సును.. "గణితం" మేల్కొలుపుతుంది.







**శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి.**

**"సత్యశోధక్" పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**



"గణితమంటే కేవలం లెక్కలే కాదు, ఆలోచనల సృజనాత్మకతకు దారితీసే శాస్త్రమని, మేధస్సు ను మేల్కొలుపుతుందని, శకుంతల దేవి వంటి మేధావుల స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు.

ప్రపంచ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త, 'మానవ గణన యంత్రం'గా పేరుగాంచిన శకుంతల దేవి 96వ జయంతి సందర్భంగా మంగళవారం సత్య శోధక్ పాఠశాలలో శకుంతల దేవి చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "గణితం అంటే కేవలం సంఖ్యల సమాహారం కాదని మనసును క్రమబద్ధంగా ఆలోచించేందుకు మార్గం చూపే శాస్త్రమని విద్యార్థులు శకుంతల దేవి లాంటి మేధావుల స్ఫూర్తితో లెక్కలపై ఆసక్తి పెంచుకుని ప్రతిరోజు కొత్త సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలన్నారు. శకుంతల దేవి తన గణన సామర్థ్యంతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన వ్యక్తి మాత్రమే కాదు, గణితాన్ని సరదాగా నేర్చుకునే పద్ధతిని చూపిన గొప్ప గురువు అని, గణితం పట్ల ఆసక్తి పెంచుకోవడానికి ఆమె చూపిన మార్గాలు నేటికి కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు.

గణితాన్ని సులభంగా అర్థమయ్యే పద్ధతుల్లో వశకుంతల దేవి రచించిన 'ది జాయ్ ఆఫ్ నంబర్స్', 'మ్యాథబ్లిట్', 'అవేకెన్ ది జీనియస్ ఇన్ యువర్ చైల్డ్' వంటి పుస్తకాలు విద్యార్థులలో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం పోటీలను నిర్వహించి విజేతలకు బహు మతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాయ్ బ్రదర్స్ పై చర్యలు తీసుకోవాలి.

- ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డికి వినతి.
- బీడీకార్మికులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని కార్మిక నేతల ఆరోపణ.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**



బీడీ కార్మికులను చట్టం ఉల్లంగించి ఆర్థిక దోపిడీ చేస్తున్న దేశాయ్ బ్రదర్స్ కంపెనీ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డికి మంగళవారం భీడీపెడరేషన్ సీనియర్ అధ్యక్షులు ఏఎస్. పోశెట్టి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందన్, మాజీ జెడ్పి చైర్మన్ విఠల్ రావు, సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఆయనను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీడీ పెడరేషన్ సీనియర్ అధ్యక్షులు ఏఎస్. పోశెట్టి, మాజీ జెడ్పి చైర్మన్ విఠల్ రావులు మాట్లాడుతూ, దేశాయ్ యాజమాన్యం కార్మికుల పొట్ట కొట్టి, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ వేతన ఒప్పందాలకు ఎగనామం పెట్టి, కార్మికులకు ఇవ్వాల్సిన కూలీల్లో నుండి పది రూపాయలు తక్కువ చేసి ఇస్తుందని అన్నారు. ఇటు కార్మికులను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కంపెనీపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేయి బీడీలకు పది రూపాయల చొప్పున 70వేలమంది వద్ద కోట్లాది డబ్బుల్ని దోచుకంటున్నారని అన్నారు. మరొక వైపు వేయి భీడీలకు సరిపోయే అంత ముడిసరుకులు (ఆకు, తంబాకు, దారం) ఇవ్వడం లేదు అని అన్నారు. తమ దోపిడీ చాలదు అన్నట్టుగా పితారా పేరుతో ఉన్న నాసిరకం జీరో తినుబండారలను, ప్రభుత్వ అనుమతి లేనివి కార్మికులకు అంటగడుతున్నారాన్నారు. దీని వల్ల కార్మికులు ఇష్టం లేకున్న కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది అన్నారు. దేశయ్ బ్రదర్స్ కంపెనీ చేస్తున్న ఆర్థిక దోపిడీ విషయంలో చట్టరీత్య చర్యలు తీసుకొని 10సంవత్సరాలనుండి దోచుకున్న కోట్లాది డబ్బులను కార్మికులకు తిరిగి చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సలహాదారులు (కేభినెట్ హోదా మంత్రి) పి.సుదర్శన్ రెడ్డిని కల్సిన బృందంలో సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్, రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తేన్న, ప్రధాన కార్యదర్శి ఆర్. రమేష్, ఉపాధ్యక్షురాలు వి. సత్తేమ్మ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల ఫీజులు కట్టలేని సర్కార్..

హైదరాబాద్: రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ




హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## ఎపికి మరోమారు వర్ష సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో బుధవారం కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని సూచించారు.

వేగుచుక్క




## బిగ్ బాష్ లీగ్ నుంచి తప్పుకున్న అశ్విన్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్?లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి? ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది? వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం. భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు.

"బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు.

సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది.




## పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ

కప్? ఫైనల్?లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్? విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. అదే సమయంలో వీరి సోషల్ మీడియా ఫాలోవర్లు కూడా విపరీతంగా పెరిగారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత ప్రదర్శనతో 127 పరుగులు (134 బంతుల్లో, 14 ఫోర్లతో) చేసి నాటౌట్‌గా నిలిచిన జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం అత్యంత డిమాండ్‌లో ఉన్న మహిళా స్టార్ క్రికెటర్?గా ముందంజలో ఉంది. సెమీ ఫైనల్? ముగిసిన తర్వాత ఆమెకు బ్రాండ్?ల నుంచి విపరీతమైన ఆసక్తి కనిపించింది. ఆమె బ్రాండ్ విలువ 100 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఆమె ఒక్కో బ్రాండ్‌కు రూ.75 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఛార్జ్ చేస్తోందట. జెమీమా ఇప్పటికే రెడ్‌బుల్, బోట్, సర్ఫ్‌ఎక్సెల్ వంటి ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా వ్యవహరిస్తోంది. దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన కొనసాగుతోంది. ప్రస్తుతం ఆమె రక్సోనా, నైక్, హ్యుందాయ్, హెర్బాలైఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గల్ఫ్ ఆయిల్, పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి 16 ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా ఉంది. ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ద్వారా రూ.1.5 నుంచి రూ.2 కోట్ల వరకు సంపాదిస్తున్నట్లు తెలిసింది. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్?ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్?ప్రీత్ ?కోచ్? అమోల్? మజుందార్? పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు–శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్? వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్?, కెప్టెన్? ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

## త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్చల్ తో పెళ్లి చేసుకోనున్నారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు. పలాష్ ముచ్చల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్చల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్చల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్చల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు. పలాష్ ముచ్చల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.



## బీసీసీఐపై అభిమానులు తీవ్ర ఆగ్రహం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది. చిరస్మరణీయ విజయం సాధించిన భారత మహిళల జట్టు విజయోత్సవ ర్యాలీ ఉంటుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి విజయోత్సవ వేడుకలు నిర్వహించలేదు. ఆటగాళ్లంతా తమ స్వస్థలాలకు కూడా వెళ్లిపోయారు. ధోనీ, రోహిత్ ప్రపంచకప్ గెలిచినప్పుడు నిర్వహించిన ఓపెన్ బస్ పరేడ్ తరహాలో అమ్మాయిల విజయాన్ని కూడా బీసీసీఐ సెలబ్రేట్ చేస్తుందని అంతా భావించారు. కానీ బీసీసీఐ అలాంటి ఏర్పాట్లు ఏం చేయలేదు. దాంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయిలకు ఒక న్యాయమా? పురుష క్రికెటర్ల ఒక న్యాయమా? అని మండిపడుతున్నారు .దుబాయ్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో బీసీసీఐ.. ప్రపంచకప్ విజయోత్సవ వేడుకలను నిర్వహించడంలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి ఎలాంటి విజయోత్స వేడుకలు ప్లాన్ చేయలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన సైకియా.. ట్రోఫీ ప్రదానోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఐసీసీ సమావేశం నేపథ్యంలో ఆయన సోమవారమే దుబాయ్‌కి వెళ్లారు. ఆయనతో పాటు బీసీసీఐ కీలక అధికారులు కూడా ఐసీసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఐసీసీ సమావేశంలో బీసీసీఐ.. ఆసియా కప్ ఉదంతాన్ని ప్రస్తావించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏసీసీ ప్రెసిడెంట్‌గా మోహ్సిన్ నఖ్వీ ప్రవర్తించిన తీరుపై తమ గళాన్ని విప్పనుంది. ఇప్పటి వరకు ఆసియా కప్ ట్రోఫీ అందించకపోవడంపై తమ అసంతృప్తి వ్యక్తం చేయనుంది. ఆసియా కప్ ట్రోఫీని నఖ్వీ చేతుల మీదుగా భారత్ స్వీకరించని సంగతి తెలిసిందే. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఐసీసీని ఇప్పటికే బీసీసీఐ పలుమార్లు కోరింది. ఈ కీలమైన మీటింగ్ కోసమే బీసీసీఐ.. మహిళల విజయోత్స వేడుకలు నిర్వహించలేదని అర్థమవుతుంది. అంతేకాకుండా ఐపీఎల్ 2025 సీజన్ విజేతగా నిలిచిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకలు విషాదంగా మారడంతో సెలబ్రేషన్స్ పట్ల బీసీసీఐ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. చిన్నస్వామి స్టేడియం ముంగిట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరో 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో విజయోత్సవ వేడుకల విషయంలో బీసీసీఐ కఠినమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. అభిమానుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని వేడుకలను నిర్వహించాలని ఆదేశించింది.



## మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతూ ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది .ఇప్పటికే భారత మహిళల క్రికెట్ బ్రాండ్ వాల్యూ 25 నుంచి 100 శాతానికి పెరిగింది. నెటిజన్లు కూడా టీమిండియా మహిళల తదుపరి షెడ్యూల్ గురించి ఆరా తీస్తున్నారు. మరో 7 నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇంగ్లండ్ వేదికగా జరగనున్న ఈ టోర్నీ కోసం టీమిండియా సన్నదం కానుంది. ప్రపంచకప్ విజయంతో భారత మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం లభించనుంది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డే, మూడు టీ20ల సిరీస్‌తో హర్మన్‌సేన మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనుంది. డిసెంబర్‌లో ఈ సిరీస్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత జనవరి–ఫిబ్రవరి 2026 మధ్య వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్ జరగనుంది. ఈ సీజన్‌కు సంబంధించిన వేలం ఈ నెలాఖరులో జరిగే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత మూడు టీ20లు, మూడు వన్డేలు, ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత మహిళల జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటన ఫిబ్రవరి 15 నుంచి మార్చి 9వరకు సాగనుంది. మేలో భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య ట్రై సిరీస్ జరగనుంది. మే 2026లో జరగనున్న ఈ ముక్కోణపు సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 12 నంచి జూలై 2026 మధ్య ఇంగ్లండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్, 2009, 2010, 2018, 2023లో సెమీఫైనల్లో భారత్ వెనుదిరిగింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాతో కలిసి భారత్ గ్రూప్–ఏ ఉంది. ఈ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా భారత్ ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. వచ్చే ఏడాది మహిళల ఆసియా కప్ కూడా జరగనుంది. కానీ ఇంకా షెడ్యూల్ ఖరారు చేయలేదు.

**సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డేలు మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ**


## జైస్వాల్ మెరుపు సెంచరీ పలు రికార్డులు నమోదు



భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300ం రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు.

## మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!?

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1–1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.





# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు.
ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.




# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్దమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు
. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు.ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# పిఠాపురంలో.. అలా మొదలయ్యింది




తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

# మెగా ఫీస్ట్ కి సిద్ధంగా ఉన్నారా..?



మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు నుంచి ఫస్ట్ సాంగ్ గా మీసాల పిల్ల రిలీజైంది. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఎం.ఎస్.వి.జి సినిమాకు భీమ్స్ మ్యూజిక్ అందిస్తుండగా రిలీజైన ఫస్ట్ సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఎలా అయితే గోదారి గట్టుమీద సాంగ్ ఎలా సక్సెస్ అయ్యిందో మన శంకర వర ప్రసాద్ గారు కి ఈ సాంగ్ అంత బూస్టింగ్ ఇచ్చింది. ఇక నెక్స్ట్ సినిమా నుంచి సెకండ్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నారని తెలుస్తుంది.ఈ సాంగ్ చిరంజీవి సోలో సాంగ్ గా వస్తుందని టాక్. ఆల్రెడీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సాంగ్ నెక్స్ట్ రిలీజ్ చేయబోతున్నారట. భీమ్స్ మ్యూజిక్ కి మెగాస్టార్ స్టెప్పులు అదిరిపోతాయని అంటున్నారు. చిరు సోలో సాంగ్ కు ఉన్న క్రేజ్ తెలిసిందే. అందుకే ఈ సాంగ్ ని భీమ్స్ చాలా స్పెషల్ గా ప్లాన్ చేశాడట. ఇక ఈ సాంగ్ తర్వాత చిరంజీవి వెంకటేష్ కాంబో సాంగ్ రిలీజ్ చేయబోతున్నారట.మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో ఇస్తున్నారని తెలిసిందే. ఈ సినిమాలో చిరు, వెంకటేష్ కాంబినేషన్ సీన్స్ సినీ లవర్స్ కి ఐ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. అంతేకాదు ఈ ఇద్దరి మధ్య ఒక సాంగ్ కూడా పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. చిరంజీవి వెంకటేష్ ఇద్దరు కలిసి చేసే సాంగ్ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఫిక్స్ అయ్యారు.మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ నటించడం అటు విక్టరీ ఫ్యాన్స్ కి కూడా ఫుల్ జోష్ అందిస్తుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న ఈ సినిమా కచ్చితంగా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని అంటున్నారు. మెగాస్టార్ సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న మన శంకర వర ప్రసాద్ గారుతో మెగా హిట్ టార్గెట్ గా పెట్టుకున్నారు




# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది.
దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.